---

పల్లవి:నిలవదే మది నిలవదే సిరి సొగసును చూసి

ఉలకదే మరి పలకదే తొలి వలపున తడిసి

దేవదాసే కాళిదాసై ఎంత పొగడినా

కొంత మిగిలిపోయేంత అందం నీది ||పల్లవి||

అలా నువ్వు చూస్తే చాలు వెళుతూ వెళుతూ వెనుతిరిగి

అదోలాంటి తేనెల బాణం దిగదా ఎదలోకి

నువ్వు నడిచే దారులలో పూలగంధాలే ఊపిరిగా

జత నడిచే మనసుకదే హాయి రాగాల ఆమనిగా

దినమొక రకముగ పెరిగిన సరదా నిను విడి మనగలదా ||పల్లవి||

ల ల లా ల ల లా .................................

ఎలా నీకు అందించాలో ఎదలో కదిలే మధురిమను

నేనే ప్రేమ లేఖగ మారి ఎదుటే నిలిచాను

చదువుకొని బదులిదని చెప్పుకోలేవులే మనసా

పదములతో పనిపడని మౌనమే ప్రేమ పరిభాష

తెలుపక తెలిపిన వలపొక వరమని కడలిగ అలలెగాశా ||పల్లవి||

దేవదాసే కాళిదాసై ఎంత పొగడినా కొంత మిగిలిపోయేంత అందం నీది

www.telugulyrics.org